ప్రెస్ రిలీజ్.

తేది09.02.2021

క్రీడల వల్ల వివిధ ప్రాంతాల క్రీడాకారుల మధ్య స్నేహ భావం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. శరత్ అన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఆయన జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని కోరారు. క్రీడల వల్ల క్రమశిక్షణ అలవడుతుందని చెప్పారు. ఆరోగ్య పరిరక్షణ కు దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. జిల్లా నుంచి 50 టీమ్ లు ఈ క్రీడల్లో పాల్గొంటాయని చెప్పారు. రాష్ట్ర స్థాయి కి ఓ టీమ్ను ఎంపిక చేసి పంపి, కప్పును సాధించాలని పేర్కొన్నారు. సమావేశంలో తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ అనంత రాములు, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి కపిల్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

Dpro..Kamareddy.